క్లుప్తంగా

అయ్యంకి సేవలు మరువలేనివి


చిత్రపటానికి పూలమాల వేస్తున్న లైబ్రేరియన్

సంతమాగులూరు (అద్దంకి): గ్రంథాలయ పితామహుడిగా పేరు గాంచిన అయ్యంకి వెంకటరమణయ్య సేవలు మరువలేనివని గ్రంథ పాలకుడు భాస్కరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వెంకటరమణయ్య జయంతి సందర్భంగా గ్రంథాలయంలో అయ్యంకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వక్తలు అయ్యంకి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జియో ఫెన్సింగ్ తప్పనిసరి


మాట్లాడుతున్న ఏడీఏ ధన్‌రాజ్

అద్దంకి: ఈ–క్రాప్ నమోదులో జియో ఫెన్సింగ్ తప్పనిసరని డివిజన్ వ్యవసాయాధికారి ధన్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వీఏఏ, వీఆర్‌వోల శిక్షణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ఏవో కొర్రపాటి వెంటక కృష్ణ మాట్లాడుతూ ఈ–క్రాప్ నమోదు క్రమంలో వీఏఏలు, వీఆర్‌వోలు ప్రతి పంట చేని వద్దకు వెళ్లి నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, కొరిశపాడు ఏవో శ్రీనివాసరావు, వీఏఏలు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

260 మందికి వైద్య పరీక్షలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చినగంజాం: కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు ఆధ్వర్యంలో చినగంజాం వెంకటేశ్వర క్లినిక్ ఆవరణ నందు సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 260 మందికి ఉచిత వైద్య చికిత్స అందించారు. కంటికి సంబంధించిన పరీక్షలు, ఈసీజీ, బీపీ , షుగర్ పరీక్షలు నిర్వహించి, గుండె, కిడ్నీ, విషజ్వరాలు వంటి వ్యాధులకు తగు జాగ్రత్తలు సూచించారు. ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహిస్తామని హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. వైద్యశిబిరంలో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ రామాంజనేయులు, రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పావులూరులో నేత్రదానం


దాత వెంకటేశ్వరరావు (ఫైల్)

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని పావులూరు గ్రామానికి చెందిన ఆత్మకూరు వెంకటేశ్వరరావు (78) సోమవారం మరణించడంతో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు దానం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్ పీ బద్రిరెడ్డి ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీకి సమాచారం అందించారు. కమిటీ వారు గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులను పిలిపించి మృతుని కార్నియాలను సేకరించారు. మృతుని కుటుంబ సభ్యులు భాస్కరరావు, రమేష్‌బాబు, సరోజినిలకు ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్షుడు కరి కమలేశ్వరరావు, ట్రెజరర్ సాంబయ్యలు అభినందనలు తెలియజేశారు. ఇది క్లబ్ 513వ నేత్రదానం అని సభ్యులు తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ


వృద్ధాశ్రమానికి అందిస్తున్న సంస్థ సభ్యులు

చీరాల అర్బన్: పట్టణంలోని కోటయ్య అనాథ వృద్ధాశ్రమానికి గుంటూరుకు చెందిన శంభుప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిత్యావసర సరుకులు, వస్తువులు, వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా చీరాల కోటయ్య వృద్ధ శరణాలయం అందిస్తున్న సేవలను గురించి సంస్థ ద్వారా అవసరమైన సామగ్రి, వస్త్రాలు, నిత్యావసరాలను అందజేస్తాన్నారు. దాతలు ఇచ్చిన సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమాజ సేవలోనే సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సుగుణ, పద్మ, వెంకట సాయి లక్ష్మి, సింధు, ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం


లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కరణం


మల్లాయపాలెంలో పత్రాలు పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

- ఉత్సాహంగా జగనన్న సురక్ష
- పాల్గొన్న ఎమ్మెల్యే కరణం బలరాం, శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

చీరాల: అర్హత ఉండి ధ్రువీకరణ పత్రాలు లేక, సాంకేతిక కారణాలతో పథకాలకు దూరమైన వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం చీరాల పట్టణంలోని మరియమ్మపేట సచివాలయ పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. జనన, మరణ, కుల, ఆదాయ వంటి 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. గతంలో సచివాలయ వ్యవస్థ లేని సమయంలో మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. సర్టిఫికెట్ ఎప్పుడు చేతికొస్తుందోనని చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజల పనులు వెంటనే అవుతున్నాయన్నారు. వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందుతున్నాయన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడానికి మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ డీఈ ఏసయ్య, సల్లూరి అనిల్, జంగా ప్రేమ్‌కుమార్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సంతోషంలో ప్రజలు..

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న–సురక్ష గ్రామాల వారీగా లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం మండలంలోని మల్లాయపాలెం, వేమవరం సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చటంతో గ్రామాల వారీగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. సురక్ష కార్యక్రమంతో అధికారులు ప్రజల వద్దకు రావటంతో సమస్యల పరిష్కారంతో పాటు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను సైతం వెంటనే పొందగలుగుతున్నారన్నారు. సాంకేతిక సమస్యలతో సంక్షేమ పథకాలు అందని అర్హులకు న్యాయం జరుగుతుందని చైతన్య వివరించారు. రెండు గ్రామాల్లో పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింత పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు జె. రాఘవరావు, డీవీఎస్ చౌదరి, ప్రత్యేకాధికారులు శ్రీనివాసరావు, కల్పన, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, తాహసీల్దార్ కె. రవిబాబు, ఈవోఆర్డీ సుమతి, డీటీ రవికుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రికార్డులు అప్‌డేట్ చేసుకోవాలి

కారంచేడు: పీహెచ్‌సీ పరిధిలో విధులు నిర్వహించే ఏఎన్ఎంలు, ఆశలు రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జెస్సీరాణి పేర్కొన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రం కారంచేడు పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సెక్టార్ మీటింగ్‌లో సిబ్బంది పనితీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఒక్కో ఏఎన్ఎంకు సంబంధించిన అన్ని రకాల రికార్డులతో పాటు, ఎన్‌సీడీసీడీ సర్వేలు, ఆర్‌సీహెచ్ పోర్టల్, అన్‌మోల్ యాప్‌ల ద్వారా నివేదికలు అప్‌డేట్ చెయ్యాలన్నారు. సూపర్‌వైజర్‌లు కూడా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును మెరుగుపరిచేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌వీలు శారమ్మ, వసంతవల్లి, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సమాఖ్య ఉపాధ్యక్షుడిగా అన్నంరాజు

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చీరాలకు చెందిన అన్నంరాజు సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలులో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా సోమవారం బ్రాహ్మణ సేవా సమితి చీరాల సభ్యులు గంగవరపు ఆంజనేయవరప్రసాద్, చీరాల సుబ్రహ్మణ్యం, కొణికి చంద్రశేఖర్, డి.హరిప్రసాద్, కె.సత్యనారాయణ, స్వర్ణ మలికార్జున ప్రసాదర్, వారణాసి మల్లికార్జునరావు, బందా శక్తిధర్ అభినందించారు.

పంటల నమోదు పక్కాగా నిర్వహించాలి

- ఏడీఏలు శ్రీనివాసరావు, మోహనరావు


మార్టూరులో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు


శిక్షణలో మాట్లాడుతున్న ఏడీఏ మోహనరావు

మార్టూరు: రైతాంగానికి ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం పంటల నమోదుపై ఆధారపడి ఉండటంతో వ్యవసాయ సిబ్బంది పంటల నమోదు కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని మార్టూరు సబ్ డివిజన్ ఏడీఏ కే శ్రీనివాసరావు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డులో సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఏవోలు, ఏఎస్ఓలు, రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ పంటల నమోదు యాప్‌లో కొత్తగా వచ్చిన మార్పులపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ఉద్యాన శాఖాధికారి బీ హనుమంతనాయక్ మాట్లాడుతూ ఆర్బీకే సిబ్బంది తరచు తమ పరిధిలోని నర్సరీలను తనిఖీ చేయాలని, రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతులకు కౌలు దారు కార్డులు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ఏఓలు, ఏఎస్ఓలు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులందరికీ అర్హత కార్డులు..

పర్చూరు (చినగంజాం): కౌలు రైతులందరికీ విధిగా కైలు రైతు అర్హత కార్డులు అందజేయాలని వ్యవసాయశాఖ ఏడీఏ మోహనరావు అన్నారు. పర్చూరు సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఆర్బీకే సిబ్బందికి ఏడీఏ అధ్యక్షతన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి 60 శాతం నుంచి 70 శాతం కౌలు రైతులు ఉన్నారని, వీఏఏలు వీఆర్వోలు కలిసి తమ రెవెన్యూ పరిధిలోని ప్రతి కౌలు రైతులను, భూమి యజమానులను కలిసి వారికి అవగాహన కల్పించాలన్నారు. పర్చూరు మండలానికి 3036 కౌలు రైతు అర్హత కార్డుల లక్ష్యంకాగా, ఇంకొల్లు మండలానికి 2873, కారంచేడు మండలానికి 3525, యద్దనపూడి మండలానికి 2545 లక్ష్యాలతో పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా రాబోయే ఖరీఫ్ 2023కి సంబంధించిన ఈ–క్రాప్ బుకింగ్ మాడ్యూల్‌ని ప్రతి గ్రామ వ్యవసాయ సహాయకులు తప్పులు జరగకుండా చేయాలని తెలిపారు. పర్చూరు ఏవో కిరణ్‌కుమార్ కౌలురైతులకు కార్డులు ఏవిధంగా చేయాలనే విషయాన్ని వివరించారు. హబ్ ఏవో సమరనాథం ఈ ఏడాది ప్రతి ఆర్బీకేలలో ఎరువులు రైతులకు ఇవ్వాలన్నారు. ఇంకొల్లు ఏఓ వేణుగోపాల్ పీఎం కిసాన్, ఈకేవైసీ చేయించుకోవడానికి ఈ నెల 27 లోపు చేయించుకోవాలన్నారు. 27న పీఎం కిసాన్ ఈ–కేవైసీ మొదటి విడత డబ్బులు రూ.2 వేలు కేంద్రం అకౌంట్లలో జమచేస్తుందన్నారు. కారంచేడు వ్యవసాయాధికారి సుధీర్ బాబు ప్రతి మండలానికి 3 డ్రోన్‌లు 40 శాతం సబ్సిడీ మీద ఇస్తామని తెలిపారు. పర్చూరు హెచ్ఓ రవి ప్రకాష్ ఉద్యానవన శాఖ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు, నాలుగు మండలాల ఆర్బీకే సిబ్బంది వీఏఏలు, వీహెచ్ఏలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయంపై అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మేదరమెట్ల: ఎస్సీ, ఎస్టీ రైతులు సుస్థిర వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని ఏవో శ్రీనివాసరావు అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులు పంట సాగులో మెళకువలు కలిగి ఉండాలన్నారు. ఏరియా కోఆర్డినేటర్ పులిపాటి వీరయ్య మాట్లాడుతూ నాణ్యమైన పంటలను పండించడం వలన పంటకు మంచి ధర పలుకుతుందన్నారు. రైతులు ఆధునాతన పద్ధతులను పాటిస్తూ చీడపీడల నివారణ కోసం సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. పోషకాహారాన్ని పండించడంలో ప్రముఖపాత్ర వహిస్తున్న రైతులకు రైతు భరోసా కార్పొరేషన్ ద్వారా రూ.10 వేలు పొంది పంట సాగుకు వినియోగించుకోవాలని జెడ్‌పీఎన్ఎఫ్ ప్రతినిధి ఏ.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వీఏఏలు, హార్టికల్చర్ అసిస్టెంట్లు, కౌలు రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రోటరీ ప్రాధాన్యత


వాటర్ క్యాన్ అందిస్తున్న రోటరీ సభ్యులు

వేటపాలెం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి రోటరీ క్లబ్ ద్వారా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుందని క్లబ్ అధ్యక్షుడు బట్టా మోహన్‌రావు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని రోటరీ కమ్యూనిటీ హాల్లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేటపాలెం సెక్టార్ పరిధిలో 21 అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్‌లు సోమవారం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ సీడీపీవో ఎం సుచిత్ర మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి వాటర్ క్యాన్లను బహూకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పుష్పవల్లి, క్లబ్ కార్యదర్శి ఏవీ సురేష్, కారంచేటి శివరామకృష్ణ, గొల్లపూడి సీతారాం, దివి పవన్, ఖదీర్‌బాషా, పాల్గొన్నారు.

ప్రజల చెంతకే నేరుగా సేవలు


మహిళకు సర్టిఫికెట్ అందిస్తున్న ఎంపీడీవో నేతాజీ

వేటపాలెం: జగనన్న సురక్ష ద్వారా గ్రామీణ ప్రాంతలోని ప్రజలకు వివిధ రకాలైన సేవలు నేరుగా అందుతున్నాయని ఎంపీడీవో కే నేతాజీ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దేశాయిపేట సచివాలయం–3 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఎటువంటి ఆలస్యం లేకుండా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటుదన్నారు. గ్రామాల్లో వారి ముంగిట్లోనే పాలన తీసుకొచ్చిందని తెలిపారు. అనంతరం 3,050 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిషరీస్ ఏడీ కృష్ణకిషోర్, ఏపీఎం శ్రీనివాస్, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, బొడ్డు సుబ్బారావు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు, రేపు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

కారంచేడు: ఈ నెల 25, 26 తేదీల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ–1 ఎంవీ సత్యన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల్లో 50 శాతం మంది 25వ తేదీన స్వర్ణ హైస్కూల్‌లో జరిగే సమావేశానికి, మిగిలిన 50 శాతం మంది ఉపాధ్యాయులు 26వ తేదీన కుంకలమర్రు హైస్కూల్‌లో జరిగే సమావేశానికి తప్పకుండా హాజరు కావాలన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

మణిపూర్ ఘటనపై కేంద్రానిదే బాధ్యత

- చీరాలలో భారీ శాంతిర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు


శాంతి ర్యాలీలో పాల్గొన్న పాస్టర్లు, క్రైస్తవులు

చీరాల రూరల్: మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని క్రైస్తవ సంఘాలు పేర్కొన్నారు. గత రెండు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సోమవారం సాయంత్రం చీరాల పట్టణంలోని అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో భారీ శాంతిర్యాలీ నిర్వహించారు. స్థానిక చర్చి కాంపౌండ్‌లోని సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ మసీదు సెంటర్, కూరగాయల మార్కెట్, జెండాచెట్టు మీదుగా ఎంజీసీ మార్కెట్, ముక్కోణం పార్కు సెంటర్, రైల్వే స్టేషన్, బస్టాండ్, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పార్కు మీదుగా గడియార స్తంభం సెంటర్ వరకు సాగింది. మణిపూర్‌లో దాడులను అరికట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దేటా దివాకర్ అధ్యక్షత వహించిన ఈ ర్యాలీలో పాస్టర్లు రెవరెండ్స్ కొమ్మిన జోసఫ్ కేరి, పిల్లి దేవదాసు, మూకిరి రత్నశేఖర్, ఆల్ఫ్రెడ్, దాసరి లూథర్ శాస్త్రి, జాలా రాజేష్‌లు మాట్లాడారు. క్రైస్తవులపై కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తూ దాడులకు పాల్పడుతు ఇష్టానుసారంగా దొరికినవారిని దొరికినట్లుగా చంపేస్తున్నారని, ఆడవారినైతే నగ్నంగా ఊరేగిస్తూ అత్యాచారాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సభ్య సమాజంలో పుట్టిన ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడతారా అని వారు ప్రశ్నించారు. కుల, మతాలు వేరైనా అందరూ మనుషులమేనని అందరం భారతీయులమేనని, ఇటువంటి చర్యల వలన ప్రపంచ దేశాలలో మన దేశం అప్రతిష్ఠపాలవుతుందని చెప్పారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి మణిపూర్ దాడులకు కారణమైన వారిని గుర్తించి కఠిన శిక్షలు విధించాలని వారు కోరారు. శాంతి ర్యాలీలో చీరాల, చీరాల పరిసర ప్రాంతాలకు చెందిన రెండు వేలకుపైగా క్రైస్తవులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఓటర్ల జాబితా


ఓటరు సర్వే పరిశీలించి సూచనలందిస్తున్న తహశీల్దార్ ప్రభాకరరావు

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 21 వరకు జరగనున్న ఓటరు ఇంటింటి సర్వే, ఓటర్ల సవరణను బీఎల్‌వోలు సమర్థవంతంగా నిర్వహించాలని తహశీల్దార్, సహాయ ఎన్నికల అధికారి జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. సోమవారం చీరాల మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఓటరు సవరణలు, మార్పులు, నూతన ఓట్లు చేర్పుల ప్రక్రియను తహశీల్దార్ పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు బూత్‌లెవల్ ఆఫీసర్లు ఓటరు ఇంటింటి సర్వే జరుగుతుందని అందుకు అన్నీ రాజకీయ పార్టీలు కూడా సహకారం అందించి ఓటరు సర్వే విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఓటరూ ఇంటికి బీఎల్‌వోలు వచ్చి సర్వే చేస్తారని ఇంట్లోని ఓటర్లు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు అన్నీ చేస్తారని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలన్నారు. తహశీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది, వీఆర్‌వోలు, బీఎల్‌వోలు ఉన్నారు.

నీట్ ర్యాంకర్‌కు అభినందనలు


తిలక్‌ను అభినందిస్తున్న బ్రాహ్మణ సంఘ సభ్యులు

అద్దంకి రూరల్: ఇటీవల ప్రకటించిన ఆల్ ఇండియా నీట్ పరీక్షల్లో 270 ర్యాంకు సాధించిన అద్దంకి విద్యార్థి వావిలాల తిలక్ దత్తును సోమవారం రాత్రి అద్దంకి సీమ బ్రాహ్మణ సేవాసంఘ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు జీ హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వామరాజు వెంకటేశ్వరరావు, లక్కరాజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి వామి దగ్ధం

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు గ్రామంలోని తూర్పు కొప్పెరపాడు రోడ్డులో సోమవారం రాత్రి వరిగడ్డి వామి దగ్ధం అయ్యింది. గడ్డివామి ఎకరన్నరం లోనిదని, దీని విలువ సుమారు రూ. 60 వేలు ఉంటుందని బాధిత రైతు బొల్లా పోలయ్య తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియలేదు. సమాచారం అందుకున్న అద్దంకి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలార్పారు.

కౌలు రైతు కార్డులతో ప్రయోజనాలు


అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్, ఏఓ వేణుగోపాల్

ఇంకొల్లు (చినగంజాం): కౌలు రైతు కార్డులతో రైతులకు ఎన్నో ప్రయోజనాలుంటాయని తహసీల్దార్ పీ బ్రహ్మయ్య అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వీఆర్ఏలకు కౌలు రైతుల కార్డుల గురించి పీఎం కిసాన్, ఈకేవైసీపై అవగాహన కల్పిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు అర్హత కార్డులు అందజేయాలని రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి సూచించారు. కౌలు రైతు కార్డుల వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా పీఎం కిసాన్, ఈ–కేవైసీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వేణుగోపాల్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

బాలికల గురుకులంలో ప్రవేశాలు

పర్చూరు (చినగంజాం): మండలంలోని నాగులపాలెంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులంలో 2023–24 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్‌లో బాలికలకు ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపాల్ పీ విశ్వరాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో చేరే విద్యార్థినులు తమ సర్టిఫికెట్లతో సంప్రదించాలని, నేరుగా అడ్మిషన్లు పొందవచ్చన్నారు. అదే విధంగా 10వ తరగతి మార్చి 2023 పాస్ అయిన విద్యార్థులకు మాత్రమే ప్రవేశముంటుందన్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.1 లక్షలోపు ఉండాలన్నారు. వివరాలకు 97045 50091, 70321 32073 నంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

హెచ్ఐవీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

పర్చూరు (చినగంజాం): హెచ్ఐవీ రోగులకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక భవనం వీరారెడ్డి రోటరీ భవనంలో పర్చూరు ప్రభుత్వాసుపత్రి పరిధిలోని హెచ్ఐవీ సోకిన బాలబాలికలకు 18 రకాల ఆహార పదార్థాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జే సౌమ్య శ్రీదేవి మాట్లాడుతూ వ్యాధి సోకిన రోగులు తరచుగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ మందులు వాడాలని సూచించారు. క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో రోటరీ క్లబ్ ముందుంటుందని అన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కోట శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ


సామగ్రిని అందిస్తున్న ప్రతినిధులు

చీరాల టౌన్: సమాజ సేవా కార్యక్రమాలతో పాటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభివృద్ధికి రోటరీక్లబ్ నిరంతరం ప్రత్యేకంగా కృషి చేస్తుంటుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, క్లబ్ ప్రతినిధులు పి.రామకృష్ణ, బి.హేమంత్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఈపురుపాలెం పద్మనాభునిపేటలోని మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు చీరాల రోటరీక్లబ్ తరపున సభ్యులు జి.మోహనరావు సమకూర్చిన నోట్‌పుస్తకాలు, విద్యా సామగ్రి అందించారు. ఎంపీపీ స్కూల్‌లో పనిచేస్తున్న జి.కల్పనకు రూ.3 వేలు నగదును అందించారు. సురేష్, స్కూల్ హెచ్ఎం కేశవస్వామి పాల్గొన్నారు.